# జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయము, సిరిసిల్ల

## పత్రికా ప్రకటన

నెం. A3/ 526 / 2018 తేది:14-09-2018

కేంద్ర ప్రభుత్వ ఆదేశముల ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో పని కావాలని కోరే ప్రతి ఒక్కరికి పని కల్పించుటకుగాను, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో చేపట్టబడుతున్న పనుల నాణ్యతను మరియు పని దగ్గర పర్యవేక్షణను తగు రీతిలో పెంపొందించుటకు సిరిసిల్ల జిల్లాలో (5) గురు బేర్ఫుట్ టెక్నిషియన్స్ (సాంకేతిక సహాయకులు) లను నియమించుట కొరకు అర్హత కల్గిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు కోరనైనది. వీటికి కావల్సిన అర్హత ఇతరత్రా వివరములు ఈ క్రింది విధంగా కలవు.

**అర్హత:**

1. అభ్యర్థుల కుటుంబం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకము యందు 2016-17, 2017-18 మరియు 2018-19 (నోటిఫికేషన్ జారీ చేయు తేది వరకు) సంవత్సరాలలో కనీసం ఒక రోజు పని చేసియుండాలి.
2. అభ్యర్థులు సివిల్ ఇంజనీరింగ్ లో డిప్లమా (పాలిటెక్నిక్) లేదా బి.ఇ / బి.టెక్ (సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
3. పాత కరీంనగర్ జిల్లాలో నివాసముంటున్న అభ్యర్థులు అందరూ దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు.
4. ఇటీవల కాలంలో సాంకేతిక సహాయకుల నియామకం కొరకు దరఖాస్తు చేసుకొని యుండి క్రమ సంఖ్య 1, 2, 3 యందు సూచించిన అర్హతలు కల్గియున్న అభ్యర్థులు కూడా దీనికి అర్హులు. ఇట్టి అభ్యర్థులు ప్రత్యేకంగా మళ్ళీ దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదు.

**ఎంపిక విధానం:**

అభ్యర్థులు నిర్దేశిత విద్యార్హతలలో సాధించిన మార్కుల ఉత్తీర్ణత శాతం మరియు యస్.సి/యస్.టి బేర్ఫుట్ టెక్నిషియన్స్ క్లస్టర్ల అవసరం మేరకు ఎంపిక చేయబడును.

**నెలవారి పారితోషకం:**

కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వారి మార్గదర్శకాల మేరకు ఎంపికైన అభ్యర్థులకు MGNREGS పథకము క్రింద మెటీరియర్ కాంపోనెంట్ యందు నైపుణ్యం కల్గిన కార్మికుడిగా పారితోషకం చెల్లించబడుతుంది.

**దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేది: 26-09-2018.**

తేది: 18-09-2018 ఉదయం 10.00 గం.ల నుండి తేది:25-09-2018 సాయంత్రము 5.00 గంటల వరకు (web site address http://sircilla.telangana.gov.in) ఆన్ లైన్ ద్వారా సమర్పించిన దరఖాస్తులు స్వీకరించబడును మరియు అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో పాటు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, రాజన్న సిరిసిల్ల కార్యాలయము నందు తేది:26-09-2018 సాయంత్రము 5.00 గంటల లోగా సమర్పించవలెను.

**జత పర్చవలసిన సర్టిఫికెట్లు:**

1. S.S.C. మెమో
2. కుల ధృవీకరణ (MRO చే జారీ చేయబడినది)
3. నివాస ధృవీకరణ (MRO చే జారీ చేయబడినది)
4. విద్యార్హతలు
5. కుటుంబ యాజమాని జాబ్ కార్డు

For details contact HR Manager. 9121209696

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి,
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సిరిసిల్ల.

ప్రతి: E-District మేనేజర్, రాజన్న సిరిసిల్ల గారికి ఇట్టి ప్రకటన మరియు దరఖాస్తును రాజన్న సిరిసిల్ల వెబ్ సైట్ నందు ప్రకటనలో తెలిపిన తేదిలలో పొందుపరుచుటకు కోరనైనది.

దీని ప్రతి: కలెక్టర్, రాజన్న సిరిసిల్ల గారికి సమాచార నిమిత్తం.